# పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం

- 1201 పోలింగ్ కేంద్రాలో వెబ్ క్యాస్టింగ్
- క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై గట్టి నిఘా పెంచాం
- జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావు



8లో...


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 12, మే 2024 | 8 పేజీలు


# పోలింగ్‌కు సర్వం సిద్ధం




నల్లగొండ లోక్‌సభ పరిధిలో 2,061 పోలింగ్ కేంద్రాలు

భువనగిరి లోక్‌సభ పరిధిలో 2,141 పోలింగ్ కేంద్రాలు

- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఈవీఎంల తరలింపు
- ఎన్నికల సిబ్బంది, సామాగ్రి తరలింపునకు బస్సులు సిద్ధం
- పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్
- కదలికలపై నిరంతర నిఘా

2లో...

**ప్రభాతవార్త, సూర్యాపేట:** లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారానికి ముగింపు పలికారు. గత 20 రోజులుగా విస్తృతంగా ప్రచారం చేపట్టి శనివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టారు. మైకుల మోతలు నిలిచిపోయాయి. ప్రచార రథాలను పక్కన పెట్టారు. మైకులు, పాటలతో మారుమోగిన వీధులన్నీ నిశ్శబ్ద వాతావరణాన్ని తలపిస్తున్నాయి. సైలెంట్ పీరియడ్ నెలకొంది. సాయంత్రం ఐదు గంటలు అవ్వగానే అధికారులు, పోలీసులు కదలికలపై డేగ కన్ను ఉంచారు. అభ్యర్థులను, వివిధ పార్టీల నాయకుల కదలికలను గమనిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రచారానికి తెరపడడంతో అధికారులు పోలింగ్ నిర్వహణపై దృష్టి సారించారు. పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. భువనగిరి లోక్‌సభ పరిధిలో 2,141 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 852 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. అదనపు పోలీసు బలగాలను కేటాయించారు. కేంద్ర బలగాలు కూడా ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు.



- మైకులు బంద్.. విజయం కోసం సర్వశక్తులు ఒడ్డిన అభ్యర్థులు
- పోల్ మేనేజ్‌మెంట్‌పై పార్టీల దృష్టి

# ముగిసిన ఎన్నికల ప్రచారం

**భువనగిరి, ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల కీలక ఘట్టం శనివారం సాయంత్రం ముగిసింది. ఇన్ని రోజులు హోరెత్తించిన మైకులు మూగబోయాయి. ఎన్నికల నోటిఫికేషన్ నాటి నుంచి పోటీలో ఉండే ప్రధాన పార్టీల అభ్యర్థులు నువ్వా .. నేనా అనే తరహాలో ప్రచారం కొనసాగించారు. భువనగిరి నియోజకవర్గం పరిధిలోని భువనగిరి, ఆలేరు, ఇబ్రహీంపట్నం, జనగామ, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థులతో పాటు ప్రధాన పార్టీల కీలక నేతలతో ప్రచారం నిర్వహించి కార్యకర్తల్లో జోష్ నింపించారు. నియోజకవర్గ కేంద్రం అయిన భువనగిరి కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తన గెలుపు కోసం సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో రోడ్‌షో నిర్వహించగా బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం తన గెలుపు కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కార్నర్ మీటింగ్ నిర్వహించగా బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ తన విజయంలో భాగంగా నిర్వహించిన బహిరంగ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను ఆహ్వానించి ప్రచారం నిర్వహించారు.

2వ పేజీలో...

## పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్



8లో...

- పంపిణీకి అభ్యర్థులు దూరం
- నోటుతోనే ఓటుకు గాలం



# ఓటర్లకు మత్తులేనట్లేనా?

**మిర్యాలగూడ, ప్రభాతవార్త :** ఎన్నికలు వస్తే..మద్యంతో మత్తులో మునిగే గ్రామాలు నేడు పార్లమెంట్ ఎన్నికల్లో మద్యానికి దూరమవుతున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకు మద్యం, డబ్బులు పంపిణీ చేసే పార్టీలు ఈ ఎన్నికల్లో మద్యం పంపిణినికి ఆసక్తి చూపడం లేదు. దీంతో కొంత మేర ఓటర్లు మద్యం పంపిణీ లేకపోవడంతో నగదుపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. గత ఐదారు రోజుల నుండి వార్డులో ప్రచారం చేస్తున్న కార్యకర్తలకు మాత్రమే నగదు పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలు అంటేనే మద్యం, డబ్బుల పంపిణీ.. యువత మత్తులో జోగడం.. ఇది ప్రతి ఎన్నికల్లో కన్పించే తాతంగం.. ఇలా గత దశాబ్ధకాలం నుండి ఎన్నికలు వస్తాయా అంటూ ప్రజలు ఎదురు చూసే పరిస్థితులు ఉండేవి.

2వ పేజీలో...

# పోలింగ్‌కు సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

పోలింగ్ వెబ్ కాస్టింగ్ చేసేలా చర్యలు తీసుకున్నారు. పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. భువనగిరి లోక్‌సభ పరిధిలో 18,08,586 మంది ఓటర్లు ఉండగా పురుషులు 8,98,416 మంది, మహిళలు 9,10,090 మంది, థర్డ్ జెండర్ 79 మంది ఉన్నారు. ఎన్నికల నిర్వహణగాను 260 మంది సెక్టార్ అధికారులు, పోలింగ్ విధుల్లో 10,140 మంది సిబ్బంది. అధికారులు పాల్గొంటున్నారు. సూక్ష్మ పరిశీలకులను 455 మందిని నియమించి 220 రూట్లు ఏర్పాటు చేశారు. భువనగిరి లోక్‌సభ పరిధిలోని ఆయా అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈవీఎంలను తరలించారు. నేడు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల సెగ్మెంట్లకు ఈవీఎంలను తరలించారు. నేడు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద మెటీరియల్‌ను సిబ్బందికి అందజేయనున్నారు. ఓటర్లు 12 గుర్తింపు కార్డులలో ఎదో ఒక గుర్తింపు కార్డు, ఓటర్ స్లిప్‌తో కేంద్రాలకు వస్తే ఓటు వేసేందుకు అనుమతిస్తారు ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు భువనగిరి లోక్‌సభ పరిధిలో అధికారులు అన్ని రకాల చరనయలు తీసుకుంటున్నారు. నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో 2061 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 200 మంది ఓటర్లు ఉన్నప్పటికి ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 1800 పోలింగ్ కేంద్రాల్లో లైవ్ కాస్టింగ్ ఉంటుంది. 148 సమస్య ఆత్మక కేంద్రాలుగా గుర్తించి ప్రశాంతంగా పోలింగ్ జరిగినందుకు అదనపు కేంద్ర బలగాలను రంగంలోకి దింపారు. పోలింగ్ సమయంలో ఫిర్యాదులు అందితే స్పందించేందుకు గాను హెల్ప్ లైన్ కూడా ఏర్పాటు చేశారు. నల్లగొండ లోక్‌సభ పరిధిలో 17,25,465 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 8,44,843 మంది, మహిళలు 8,80,453 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ 169 మంది నమోదు అయ్యారు. నల్లగొండ లోక్‌సభ స్థానం పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈవీఎంలను తరలించారు. నేడు డిస్ట్రిబ్యూషన్ పాయింట్ల వద్ద ఎన్నికల సామాగ్రిని సిబ్బందికి పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఓటర్ స్లిప్పులను కూడా పంపిణీ చేశారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఇంటింటికి తిరిగి బిఎల్వోలు ఓటర్లందరికి స్లిప్పులను అందజేశారు. ఇది ఇలా ఉండగా నేడు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి ఎన్నికల సామాగ్రిని, సిబ్బందిని ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు ఆర్టీసీ అధికారులు బస్సులను సిద్ధం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఆరు బస్సు డిపోల నుండి బస్సులను కేటాయించారు. నార్కెట్ పల్లి బస్సు డిపోలో బస్సుల సంఖ్య తకునకవగా ఉండటంతో మినహాయింపు ఇచ్చారు. యాదగిరిగుట్ట బస్సు డిపో నుంచి 46 బస్సులు, సూరానయపేట డిపో నుండి 72 బస్సులు, కోదాడ డిపో నుండి 41 బస్సులు, సూర్యాపేట డిపో నుండి 72 బస్సులు, కోదాడ డిపో నుండి 41 బస్సులు, మిర్యాలగూడ డిపో నుండి 29 బస్సులు, దేవరకొండ డిపో నుండి 83 బస్సులు, నల్లగొండ డిపో నుండి 49 బస్సులు మొత్తంగా 320 బస్సులను కేటాయించినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ నెల 12,13 తేదీలలో రెండు రోజులు ఈ బస్సులు ఎన్నికల విధులకు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా దొంగ ఓట్లకు చెక్ పెట్టేందుకు వెబ్ కాస్టింగ్ విధానాన్ని 2018లో తొలిసారిగా అమలు చేశారు. ఒకరికి బదులు మరొకరు ఓట్లు వేయటం, గొడవలకు తావు లేకుండా ఉండేందుకుగాను వెబ్ కాస్టింగ్ విధానిన్ని అమలు చేశారు. ఈ విధానం ద్వారా ఓటింగ్ ప్రక్రియ ముగిసే వరకు నిరంతరం ఆన్లైన్‌లో నిక్షిప్తం అవుతుంది. ఇక ప్రచారానికి తెరపడడంతో ఎన్నికల అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది అందరి కదలికలపై నిగా ఉంచింది. మద్యం దుకాణాలను మూసివేశారు. తనిఖీలు మరింత ముమ్మరం చేశారు. పోలింగ్ పటిష్టంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

# ఓటర్లకు మత్తులేనట్లేనా?

మొదటి పేజీ తరువాయి

అందుకు భిన్నంగా ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి నెల రోజులకు పైగా దాటి మరో 48గంటల్లో ఎన్నికలు జరగబోతున్నప్పటికీ ఎక్కడ మద్యం పంపిణీ జరగలేదు. ఏ వార్డుల్లో, గ్రామాల్లో గాని యువత మద్యం మత్తులో జోగి ఊగలేదు. దీంతో మేధావులు, విద్యావంతులు ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల తీరుకు హర్షం వ్యక్తం చేస్తూనే ఇది కాదా అసలు సిసలైన ప్రజాస్వామ్యం అంటూ కొనియాడుతున్నారు. గత దశాబ్ధకాలంగా ఎన్నికలు అంటే విసిగెత్తి పోయినా నిజాయితీ గల ఓటర్లు ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్‌లో ఇటువంటి తరహా ఎన్నికలు జరగాలని, అన్ని ఎన్నికలు ఈ విధంగానే జరగాలని అన్ని వర్గాల ప్రజలు కోరుతున్నారు. ప్రలోభావానికి వీలులేని, వత్తిడి, బలవంతం లేని ఓటర్ల మనోగతానికి అనుగుణంగా జరుగుతున్న ఎన్నికలు అందరిని అకట్టుకుంటున్నాయి. పోటీలో ఉన్న అభ్యర్థులు తాము ప్రజలకు ఇచ్చే హామీలు ప్రచారం, సమావేశం రూపాల్లో తీసుకువెళ్లారు. ఇటువంటి తరహా ఎన్నికలకు రాజకీయ పార్టీలనాయకులు మద్దతు తెలిపితే భవిష్యత్‌లోని ఇటువంటి తరహా ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నట్లు పలువురు అంచనా వేస్తున్నారు.

# ముగిసిన ఎన్నికల ప్రచారం

మొదటి పేజీ తరువాయి

ఇదిలా ఉండగా .. ఎవ్వరు ఏ మీటింగ్ పెట్టినా పోటీ పడి జన సమీకరణ చేరినప్పటికి ఓటరు మదిలో ఏముందో తెలియక పోటీలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. ఇదిలా ఉండగా .. సామాజిక సమీకరణలో తనకు కలిసి వస్తాయని బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు ధీమాలో ప్రచారం నిర్వహించగా .. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ధీమాలో ఉన్నారు. సోమవారం జరగనున్న పోలింగ్‌లో భాగంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే పోలింగ్ సిబ్బందిని అలార్ట్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు ఎన్నికల నిర్వహణ సామాగ్రిని పంపిణీ చేసే కార్యక్రమాలను పూర్తి చేయించారు. జిల్లాలో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలుగకుండా, శాంతి భద్రతలకు సమస్యలు తలెత్తకుండా డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేష్‌చంద్ర గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. మరో 48 గంటల్లో ఎన్నికల ప్రక్రియ ముగియనుండడంతో పోటీలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థులు ఫోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారిస్తున్నారు. బతుకు దెరువు నిమిత్తం ఇతర పట్టణ కేంద్రాలకు వలస పోయిన ఓటర్లను తిరిగి గ్రామానికి ఎలా తీసుకు రావాలో అభ్యర్థులకే అంతుపట్టని సమస్యగా వెంటాడుతుంది. వారిని గ్రామాలకు తీసుకురావాలంటే ఆర్థిక భారం సమస్య ప్రధానంగా వెంటాడుతోంది. ఈ సమస్యను అధిగమించడానికి ప్రధాన పార్టీల నుంచి పోటీలో ఉన్న అభ్యర్థులు ఆయా పార్టీల అగ్రనేతల నుంచి పార్టీ ఫండ్ పంపించాలని వేడుకోలు కార్యక్రమంలో నిమగ్నమైనట్లు సమాచారం.

## కేతేపల్లిలో విద్యుత్ అంతరాయం

*కేతేపల్లి, మే 11, ప్రభాతవార్త:* కేతేపల్లి మండల కేంద్రంలో ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కేతేపల్లి మండల విద్యుత్ అధికారి గాబ్రియేల్ తెలిపారు. భారీ గాలులతో కూడిన వర్షానికి చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ లైన్లపై పడుతున్నందున ఆదివారం ఉదయం చెట్ల కొమ్మలు నరికే కార్యక్రమంలో భాగంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## దాతలకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

*నార్కట్‌పల్లి, మే 11*

*ప్రభాతవార్త*



గ్రామస్తుల దాహం తీర్చేందుకు గ్రామపంచాయితీ ఆవరణలో వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేసిన దాతలు పబ్బతిరెడ్డి భాస్కర్‌రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు ఇటీవలి దాని సామర్థ్యాన్ని 500 లీటర్ల నుండి 1000 లీటర్లకు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి వారి కుటుంబ సభ్యులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## వీల్ చైర్ అందజేత




*చిట్యాల, మే11, ప్రభాతవార్త:* ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన చిట్యాల పట్టణం చెందిన పాలభిక్షంకు రోటరీ క్లబ్ చిట్యాల అధ్యక్షుడు గుండబోయిన సైదులు వీల్ చైర్ అందజేశారు. న్యూ క్లబ్ డెవలప్‌మెంట్ చైర్మన్ డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి సహకారంతో వీల్ చైర్ అందజేసినట్లు సైదులు తెలిపారు. ఈకార్యక్రమంలో క్లబ్ కోశాధికారి ఎడ్ల శ్రీశైలం, సభ్యులు కడారి సత్యనారాయణ, శివసాయి, కసిరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి ఎంపి అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలించాలి



**చండూరు, 11మే, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలుపు కోరుతూ చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులో ,11 బూతులలో శనివారం బిజెపి నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. భువనగిరి ఎంపి అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. దేశానికి నరేంద్రమోడి చేసి సేవలను వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని, మూడవసారి నరేంద్రమోడిని ప్రధానమంత్రిని చేయాలని అన్నారు. అదేవిదంగా అంగడిపేటలో కార్నర్ మీటింగ్ నిర్వహించి ఫిర్ ఎక్ బార్ మోడి సర్కార్ అంటూ కోరారు. వార్డులో బైక్ ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సోమ నర్సింహ, ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, బోడ ఆంజనేయులు, బూతరాజు శ్రీహరి, సోమ శంకర్, మాదగోని స్వామి, పేర్ల గణేష్, తడకమల్ల శ్రీధర్, ప్రధాన కార్యదర్శులు బొబ్బల శివ, దుస్స గణేష్, 11 బూతుల అధ్యక్షులు ,తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ మృతదేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

రూ.5వేలు ఆర్థిక సాయం అందజేసిన పారిజాత నర్సింహగౌడ్



**చిట్యాల రూరల్, మే11, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన అంకూరి శంకర్ గుండెపోటుతో మృతి చెందాడు శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నర్సింహగౌడ్ తమ పార్టీ నాయకులతో కలిసి శంకర్ నివాసానికి వెళ్ళి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు మృతుడి కుటుంబానికి రూ. 5వేలు నగదును ఆర్థిక సాయంగాఇ అందజేశారు. నివాళులర్పించిన వారిలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా

*సంస్థాన్‌నారాయణపురం, మే 11 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురంలోని సింగిల్‌విండోలో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి అవినీతికి పాల్పడి సింగిల్‌విండోలో రూ.7 కోట్ల నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ శనివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రైతుల వడ్ల విషయంలో, బ్యాంకుకు సంబంధించిన నిధుల విషయంలో రూ.7 కోట్ల వరకు సా ౹్కరం జరిగిందని ఆరోపించారు. రైతుల పెట్రోల్ బంకు పెట్టి రైతుల నిధులను తీసుకుని బ్యాంకు నిధులను దుర్వినియోగం చేశారన్నారు. అవినీతికి పాల్పడిన చైర్మన్‌పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోలని అఖిలపక్ష నాయకులు జక్కిడి ధన్వంతరెడ్డి, లారీ బిక్షం, తెలంగాణ భిక్షం, జక్కిడి యాదిరెడ్డి, వడ్డేపల్లి రాములు, సూరపల్లి శివాజీ, బండమీది కిరణ్, నీళ్ల లింగస్వామి, చంద్రశేఖర్, రాచకొండ గిరి, చిలువేరు శంకర్ తదితరులు డిమాండ్ చేశారు.



# అవినీతి నిరూపిస్తే ప్రాణత్యాగానికి సిద్ధం

### పార్టీ మారానని నాపై ఆరోపణలు

### – సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి

*సంస్థాన్‌నారాయణపురం, మే 11 ప్రభాతవార్త*




కతనపై అక్షిలపక్ష నాయకులు చేసిన ఆరోపణలు సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, నిరూపిస్తే ప్రాణ త్యాగానికి సిద్ధమన్నారు. తాము ఏ నిర్ణయం తీసుకున్నా పాలకవర్గంతో సమీక్షా సమావేశం నిర్వహించిన తర్వాతే ముందుకు వెళ్లామన్నారు. రాజకీయంగా ఎదుర్కొలేక తనపై అసత్య ఆరోపణలు చేయడం సరి కాదన్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బంకులో కేంద్ర ప్రభుత్వం కంజుమర్ బంక్ ధరలు పెంచడంతో బంక్ నిర్వాహణలో సంఘం నష్టపోయిందని, తద్వారా బంక్‌ను మూసివేశామన్నారు. రానున్న రోజుల్లో కన్జుమర్ బంకును రిటైల్ బంక్‌గా మారుస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో మరో నెల రోజుల్లో తిరిగి ప్రారంబిస్తామన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు.

## టిడిపి నూతన కార్యాలయం ప్రారంభం

*సంస్థాన్‌నారాయణపురం, మే 11 ప్రభాతవార్త*




రానున్న రోజుల్లో టిడిపిని మరింత బలోపేతం చేయడం కోసం ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని చౌటుప్పల్ మాజీ మార్కెట్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య అన్నారు. నారాయణ పురంలో టిడిపి మండల నూతన కార్యాలయాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పార్టీ శ్రేణులకు అండగా ఉంటూ పార్టీ బలోపేతం కోసం పాటు పడతామన్నారు. ఈ కార్యరకమంలో శ్రీపతి రాంరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, మంగ నర్సింహ్, నీళ్ల జంగయ్య, దుబ్బాక స్వామి, శేఖర్‌రెడ్డి, బొడ్డుపల్లి భగవంత్, భిక్షపతి, వావిళ్ల సత్తయ్య, విడెం రవీందర్, ముత్యాలు, కాటెపల్లి వెంకటేశం, హనుమంత్, మొగుదాల రాములు, నర్సింహ్, జనార్ధన్‌రెడ్డి తదితరులున్నారు.

## ఘనంగా గురప్ప జాతర

*నడిగూడెం,మే11, ప్రభాతవార్త :*



మండలంలోని రామాపురం గ్రామంలో గురప్ప దేవాలయంలో విగ్రహాలను ప్రతిష్టించి 16 రోజులు పూర్తి అయిన సందర్భంగా శనివారం ఆలయం వద్ద జాతర నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు, గ్రామస్తులు, జాతరలో పాల్గొన్నారు. మహిళలు, బోనాలతో ఊరేగింపుగా గుడి వద్దకు చేరుకుని మొక్కులను సమర్పించారు. కోరిన కోరికలు తీరాలని భగవంతుడిని ప్రార్ధించారు. ఈ ఏడాది వర్షాలు బాగా కురవాలని, పంటలు మంచిగా పండాలని ప్రార్ధించారు. ప్రత్యేక పూజలను చేపట్టారు. స్వామి వారికి మొక్కులను సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేశారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## బజరంగ్‌దళ్ మండల సంయోజక్ గా పివాడ్ ప్రేమ్‌కుమార్

*చౌటుప్పల్, మే 11 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బజరంద్‌దళ్ మండల సంయోజక్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సదంర్భంగా నూతన మండల కన్వీనర్‌గా పివాడి ప్రేమ్‌కుమార్‌ను నియమిస్తూ జిల్లా సంయోజక్ మేకల భాను ప్రసాద్ నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు. మండల సహ సంయోజక్ కో–కన్వీనర్‌గా బకనగారి రోహిత్, విశ్వహిందూ పరిషత్ గోరక్ష ప్రముక్‌గా ప్రజాపతి విష్ణురాంలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత సహకార్యదర్శి తోట భానుప్రసాద్ మాట్లాడుతూ యువత అంతా భజరంగ్‌దళ్‌లో చేరి హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో–కన్వీనర్ మార్క శ్రావణ్, విశ్వహిందూ పరిషత్ జిలా కార్యదర్శి సుక్కల శ్రీశైలం, జిలా ్ల సేవా ప్రముఖ్ ఐలేని మహిపాల్‌రెడ్డి, పోన్నాల వినయ్, జడల అక్షయ్‌కుమార్, పివాడి అజయ్‌కుమార్, మంగళ రమాకాంత్, బొల్లోజు శివశంకర్, వెలుగు రాంబాబు, సింగనబోయిన రమేస్, పివాడి సూరజ్‌కుమార్, ఆకాంష్, జైవీర్, పి.రామ్, సాయి ప్రకాష్, వవన్, సాయి, సందీప్ తదితరులున్నారు.

## దారులన్నీ ఆంధ్రా వైపే..

### స్వస్థలాలకు ఓట్ల కోసం బారులు తీరిన ఆంధ్రులు..

*చౌటుప్పల్, మే 11 ప్రభాతవార్త*



ఆంధ్రప్రదేశ్‌లో ఈ నెల 13న నిర్వహిస్తున్న 2024 ఎంపీ, ఎమ్మెల్యే సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైద్రాబాద్‌లో నివాసం ఉంటున్న సీమాంధ్రులు ఉత్సాహం చూపుతూ భారీ సంఖ్యలో తరలి వెళ్తున్నారు. గత రెండు రోజుల నుంచి సొంత, అద్దె వాహనాలను తీసుకుని కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నిడూ లేని విధంగా ఉత్సాహంగా ముందుకు వెళ్తున్నారు. దీంతో రాజదాని సమీపంలోని చౌటుప్పల్‌లో జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు జాతీయ రహదారిపై వాహనాలు సజావుగా వెళ్లేందుకు తంగడపల్లి చౌరస్తా వద్ద రోడ్డు క్రాసింగ్‌ను మూసివేసి పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో పట్టణంలోని సర్వీసు రోడ్డు స్థానిక వాహనదారులతో, సీమాంధ్రకు వెళ్లే వాహనాలతో జాతీయ రహదారి కిక్కిరిసి పోయాయి.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** లారీ ద్విచక్ర వాహనాన్ని వెనక నుండి ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ద్వారకుంట గ్రామ శివారులో 65 నెంబర్ జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరి మండలం రంగయ్య గూడెంకు చెందిన ఎర్రపు వీరబాబు(45) వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవాడు. వీరబాబు తన భార్య రజనీని తీసుకుని మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలోని బంధువుల ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో ద్వారకుంట గ్రామ శివారలుఓ కోళ్ల ఫారం వద్ద 65 నెంబర్ జాతీయ రహదారిపై వెనక నుండి అతివేగంగా లారీ ఢీకొట్టడంతో వీరబాబుకు తీవ్ర గాయాలయ్యాయి. భార్యకు స్వల్ప గాయాలు అయ్యాయి. దీంతో వీరబాబును ప్రథమ చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడు భార్య రజిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. మృతుని కుమారుడు సాయి ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందిన సంఘటన మరువక ముందే కుటుంబ పెద్దను కోల్పోవడంతో రంగయ్య గూడెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న బంధువులు రోదనలు మిన్నంటాయి.

# నేరాలు-దారుణాలు

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

*బీబీనగర్, మే 11 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం బీబీనగర్–పగిడిపల్లి రైల్వే స్టేషన్ మధ్య రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమైనట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ జె.కృష్ణారావు తెలిపారు. సుమారు 40 సం.రాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి రైలు నుంచి జారి పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహంపై బూడిద రంగు నైట్ ప్యాంట్, నల్లటి టీ షార్టు కలిగి ఉన్నాడని తెలిపారు. మృతదేహాన్ని భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే తండ్రి మృతి

### పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కెటిఆర్



**దేవరకొండ, మే11, ప్రభాతవార్త:** దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తండ్రి రమావత్ కనిలాల్ (78) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కనిలాల్‌ను హైద్రాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్యం విషమించడంతో శనివారం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు నిమ్స్ అస్పత్రికి వెళ్ళి పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తండ్రి మరణంతో విషాదంలో ఉన్న రవీంద్రకుమార్‌ని కెటిఆర్ ఓదార్చారు.

## ఇంచార్జ్‌లతోనే పరిపాలన

*నడిగూడెం,మే11, ప్రభాతవార్త :*

మండల పరిషత్ కార్యాలయంలో గత కొంతకాలంగా ఇంచార్జ్ అధికారులతో పరిపాలన కొనసాగిస్తున్నారు. ఎంపీడీవోగా సూప రింటెండెంట్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎంపీవోగా నడిగూడెం పంచాయతీ కార్యదర్శికి అదనపు బాధ్యతలు ఇచ్చారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక ఏపీవోగా పక్క మండలానికి చెందిన ఏపీవోకు ఇంచార్జ బాధ్యతలు అప్పగించారు. దీంతో పరిపాలన పరమైన ఇబ్బందులు తలెత్తు తున్నాయి. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో రెగ్యులర్ అధికారులను నియమించడంలో జాప్యం జరుగుతుంది. సూపరింటెండెంట్ కార్యాలయ పనులతో పాటు ఎంపీడీవోకు సంబంధించిన విధులను నిర్వహించాలంటే భారం అవుతుంది. ఎంపీవో కూడా నడిగూడెం పంచాయతీ కార్యదర్శి బాధ్యత లను నిర్వహిస్తూ మండలంలోని 15 గ్రామపంచాయతీలను పర్య వేక్షించాలంటే ఇబ్బందిగా మారింది. ప్రస్తుతం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రెగ్యులర్ ఏపీవో లేక పోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లు అన్ని పనులను పర్య వేక్షించాల్సి వస్తుంది. ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత రెగ్యులర్ అధి కారులను నియమించి ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. ఇంచార్జ్‌లతో పరిపాలన కొనసాగించాలంటే ఇబ్బందికరంగానే మారింది.

## రోడ్డు పనులు పూర్తి గావించాలి

*నడిగూడెం,మే11, ప్రభాతవార్త :*

మండలంలోని రత్నవరం గ్రామం నుంచి ఆకుపాముల వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే పూర్తి గావించాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ కోరారు. రోడ్డు నిర్మాణ పనులు ఆరు మాసాలుగా నిలిచిపోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. కంకర తేలి పాదాచారులు సైతం నడిచి వెళ్ళలేని పరిస్థితి నెలకొందన్నారు. నిత్యం రహదారి గుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. కంకర తేలి గుంతలు పడి ఉండడంతో వాహన చోదకులు కింద పడిన సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ప్రమాదాలు కూడా జరుగు తున్నాయి. అధికారులు స్పందించి వెంటనే బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి గావించాలని ఆయన కోరారు.

## ఈవీఎంల భద్రత ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్

**ప్రభాతవార్త, సూర్యాపేట:** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ పూర్తయిన తర్వాత పోలైన ఈవీఎంలను 14వ తేదీ మధ్య రాత్రి ఉదయం 1,00 గంటల వరకు నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలో అని శెట్టి దుప్పలపల్లిలో ఏర్పాటు చేసిన ఈవీఎం గోదాం స్ట్రాంగ్ రూమ్‌కు తరలించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావు పార్లమెంట్ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఆర్డిఓలను ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా శనివారం ఆయన నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి సమక్షంలో పోలింగ్ సిబ్బందికి సంబంధించి నిర్వహించిన రాండమైజేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం నల్లగొండ సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి గోదాంలో ఏర్పాటు చేసిన ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమును తనిఖీ చేశారు. సూర్యాపేట జిల్లాకు సంబంధించిన పోలైన ఈవీఎంలను అనిశెట్టి దుప్పలపల్లి తీసుకొస్తున్నందున వాటిని భద్రపరిచేందుకు చేసిన ఏర్పాట్లను, స్ట్రాంగ్ రూమ్‌లోని ర్యాక్‌లను, సీసీ కెమెరాలను పరిశీలించారు. అనంతరం సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్ ఆర్డావోలు, పార్లమెంట్ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో సూర్యాపేట జిల్లాకు సంబంధించిన ఈవీఎంల భద్రత ఏర్పాట్లపై సమీక్షించారు. పోలైన ఈవీఎంలను 14వ తేదీ మధ్య రాత్రి 1.00 వరకు అని శెట్టి దుప్పలపల్లిలోని స్ట్రాంగ్ రూమ్‌కి తీసుకురావాలని, ఈవీఎంలను తరలించే అన్ని వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతేకాక 14వ తేదీ ఉదయం 1.00 గంలకు పోలైన ఈవీఎంలను గోదాంలోని స్ట్రాంగ్ రూముకు తీసుకొచ్చే విషయాన్ని పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ప్రతినిధులకు తెలియజేసి వారు సైతం ఆ సమయానికి స్ట్రాంగ్ రూమ్‌కి వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డిఓ, ఏఆర్వో వేణుమాధవ్, హుజూర్‌నగర్ ఆర్‌డిఓ, ఏఆర్ఓ శ్రీనివాస్, కోదాడ, ఆర్‌డిఓ ఎఆర్ఓ సూర్యనారాయణ, నల్లగొండ సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, నల్లగొండ పంచాయతీరాజ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూమన్న తదితరులు ఉన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

### సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



**మేళ్లచెరువు మే 11 ప్రభాతవార్త :** స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం కేంద్ర సాయుధ పోలీస్ బలగాల, స్థానిక పోలీస్ బలగాల శిక్షణ సమావేశంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ అన్ని గ్రామాలలో, అన్ని పట్టణాలలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు, ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహణకు అమలు చేయవలసిన ఎన్నికల నిబంధనల గురించి జాగ్రత్తల గురించి సుదీర్ఘంగా వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే రూట్ మొబైల్ ఫోర్స్‌కు సమాచారం ఇవ్వాలని అన్నారు. నేటి సాయంత్రం 5 గం.ల నుంచి పోలింగ్ ముగిసేంత వరకు జిల్లాలో 144వ సెక్షన్ అమలులో ఉంటుందని, 5గురి కన్నా మించి గుంపులు గుంపులుగా ఉండకూదన్నారు. ఎని ్నకల సమయం దగ్గర పడుతున్న సమయంలో ఓటర్లను ప్రలోభాలను గురి చేసే నగదు, మద్యం, ఇతర వస్తువుల రవాణాపై పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఓటర్లను ఆకర్షించేం దుకు ఉచిత పంపిణీలు చేసేవారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఓట్లు వేసే రోజు ఓటర్లను ప్రభావితం చేయడానికి రాజకీయ పార్టీల బ్యానర్లు, లోగోలు, షామియానాలు ఏర్పాటు చేయకూడదని, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఎన్నికల నిర్వహణకు అంతరాయం కలిగించే విధంగా ఉండకూడదని అన్నారు. ఎన్నికల నిబంధనలను, ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఎన్నికల నిర్వహణ, శాంతి భద్రతల పరిరక్షణ, బాధ్యతాయుతంగా ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పీ శ్రీధర్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వీరరాఘవులు, సిఐలు రజితారెడి ్డ, చరమందరాజు, స్థానిక ఎస్ఐ పరమేష్‌తో పాటు పలువురు ఎస్ఐలు, అధికారులు, కేంద్ర సాయుధ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు

**చండూరు రూరల్,11మే,ప్రభాతవార్త:** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు బేఖాతరు చేస్తూ శనివారం సాయంత్రం 5 గంటలకే మద్యం దుకాణాలు బంద్ చేయాలి కానీ ఎన్ని కమీషన్ ఆదేశాలకు విరుద్ధంగా చండూరు పట్టణ కేంద్రంలోని ఎస్ఆర్ వైన్స్ మాత్రం ఇష్టానుసారంగా 5:30 వరకు అమ్మకాలు జరిగాయి.సమపాలన పాటించని వాటిపట్ల ఆప్కారీ అధికారులు సరైన సమయంలో సీల్ చేయకపోవడంతో అమ్మకాలు కొనసాగుతున్నాయి.ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే అమ్మకాలు కొనసాగుతున్నాయని ప్రజలు అంటున్నారు. తక్షణమే ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.




# పటిష్టంగా నాకాబందీ

### ఎస్ఐ ఈట సైదులు

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి

ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలి



**గరిడేపల్లి, మే 11 ప్రభాతవార్త :** మండలంలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ అవసరమైన చర్యలు తీసుకున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ ఈట సైదులు తెలిపారు. గరిడేపల్లిలో శనివారం ఆయన మాట్లాడుతు ఎన్నికల నియామవాళి ప్రకారం శనివారం సాయంత్రం నుంచి మద్యం దుకాణాలు బందు చేయటం జరిగిందన్నారు. సోమవారం ఎన్నికలు జరిగేంతవరకు మద్యం దుకాణాలు తెరిచినా, బెల్టుషాపులు నిర్వహించిన కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. మండలంలోని ఆరు సమస్యాత్మక గ్రామాలైన గరిడేపల్లి, పొనుగోడు, కల్మల్‌చెర్వు, రాయినిగూడెం, వెలిదండ, కొత్తగూడెం గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. శనివారం సాయంత్రం నుంచి రెండు బృందాలచే ఏర్పాటు చేసిన పోలీసులు పటిష్టంగా నాకాబందీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం మండలానికి అదనపు పోలీసు బలగాలు చేరుకుంటాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద గొడవలకు పాల్పడే వ్యక్తులపై కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. 48గంటల పాటు ఎలాంటి ర్యాలీలు, ప్రచారాలు నిర్వహించకూడదన్నారు. కేవలం ఇంటింటి ప్రచారం చేసుకోవచ్చని, గుంపులు,గుంపులుగా ఉండరాదని తెలిపారు. మండలంలోని ప్రతి ఓటరు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. సమస్యాత్మక గ్రామాల్లో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులకు తగిన సూచనలు చేసినట్లు తెలిపారు.

# యథేచ్ఛగా వైన్స్ దందా



కష్టమర్లకు ఇవ్వకుండా బెల్టు షాపులకు అందజేస్తున్న వైన్స్ దుకాణాల యాజమాన్యం

అధిక ధరలకు విక్రయిస్తున్న బెల్టు షాపులు,ఇబ్బందులు పడుతున్న మందుబాబులు

మామూళ్ల మత్తులో పడి పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు

**నూతనకల్,11మే,ప్రభాతవార్త:** మద్యం దుకాణాలలో కేసులకొద్ది బీర్లు ఉన్నా మందుబాబులకు బీర్లు కూల్‌గా లేవని పంపిస్తూ బెల్టు షాపులతో వైన్ షాపుల యాజమాన్యాలు కుమ్మకై ఆ బీరు కేసులను బెల్టు మద్యం దుకాణదారులకు అందజేస్తున్నారు.దీంతో వారు ఎక్కువ ధరలకు విక్రయిస్తూ వచ్చిన లాభాలను ఇరువురు గడిస్తూ మందుబాబుల జేబులకు చిల్లులు పడేలా వ్యవహరిస్తూ మందు ప్రియుల ఖజానా ఖాళీ చేస్తున్న వైనం మండల కేంద్రంలో చోటు చేసుకుంది.మండల కేంద్రంలో మూడు మద్యం దుకాణాలు ఉండగా, ఏ దుకాణంలో మద్యం కస్టమర్లకు బీర్లు ఇవ్వడంలేదని, మద్యం ప్రియులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. దుకాఎణం దగ్గరికి వెళ్లి అడిగితే కూల్ లేవని కస్టమర్లను వెళ్లగొడుతూ ఆయా గ్రామాలలో బెల్టు దుకాణదారులకు మాత్రం యదేచ్ఛగా కేసులకు కేసులు బీర్లు విక్రయిస్తుండటంతో మందుబాబులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వైన్స్ దుకాణాలలో బీర్లు లేనప్పుడు బెల్టు దుకాణాలలో బీర్లు ఎన్ని కావాలంటే అన్ని ఎలా దొరుకుతున్నాయని, 150 రూపాయల బీర్ బాటిల్‌ను 220 నుండి 250 రూపాయలవరకు బెల్టు దుకాణదారులు విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో మద్యం, బీర్లు తక్కువ స్టాక్ ఉన్నాయనే ముసుగులో మద్యం బాబులకు మభ్యపెడుతూ ఉన్న స్టాక్‌ను మొత్తం బెల్టు దుకాణదారులకు అందజేసి ఎక్కువ లాభాలను గడించే దిశగా మద్యం దుకాణాల యాజమాన్యాలు వ్యవహరిస్తుంటే ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరిస్తున్నారని మద్యం ప్రియులు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు.గత కొన్ని రోజులనుండి ఇదే తీరు కొనసాగుతున్నా ఏ ఒక్క రోజు ఎక్సైజ్ అధికారులు మద్యం దుకాణాలను తనిఖీ చేసిందిలేదని వారు వాపోతున్నారు. శనివారంతో ఎన్నికల ప్రచారం ముగియడంతో ఆదివారం ,సోమవారం మద్యం దుకాణాల బందును ప్రభుత్వం ప్రకటించడంతో మద్యం దుకాణాల ముందు కస్టమర్లకంటే బెల్టు షాపుల నిర్వాహకులు బార్లు తీరివుండి తమకు కావల్సిన సరుకులను అధిక మొత్తంలో కొనుగోలు చేసి తీసుకుపోవడంతో వైన్స్ దుకాణాల ముందు జనాలు బారులు తీరి గొడవలకు దారి తీసినట్లు సమాచారం.ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు మద్యం దుకాణాల యాజమాన్యాలపై చర్యలు తీసుకుని మందుబాబులకు ఎమ్మార్పి ధరలకే మద్యం, బీర్లు అందేలా చర్యలు తీసుకోవాలని , వారికి న్యాయం జరిగేలా చూడాలని మందుబాబులు అధికారులను కోరుతున్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి

మునగాల ప్రభాతవార్త: మునగాల మండలంలోని పోలింగ్ కేంద్రాలను మండల ఎన్నికల ప్రత్యేక అధికారి కె.జగదీశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ సూర్యాపేట ఆదేశాల మేరకు మునగాల మండలంలోని బరకత్ గూడెం, మునగాల, గణపవరం, తిమ్మారెడ్డిగూడెం, కక్కిరేణి, మాధవరం గ్రామాలలో పర్యటించి పోలింగ్ స్టేషన్‌లలో మౌలిక సదుపాయాల పరిశీలన చేసినట్లు చెప్పారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బంది ఏర్పడకుండా ముందస్తు పర్యవేక్షించినట్లు చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. ఆయన వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, ఆర్ఐ రాధా రెడ్డి, ఎంసీసీ టీమ్, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్ఓస్, కరెంటు డిపార్ట్మెంట్ లైన్మెన్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





# తాళం వేశారు గొళ్లెం మరిచారు





## ఎన్నికల వేళ వైన్ షాపులను సీల్ చేయడంలో

## అత్యుత్సాహం ప్రదర్శించిన ఎక్సైజ్ అధికారులు

**మర్రిగూడ,11మే,ప్రభాతవార్త:** తాళం వేశారు ,గొళ్లెం మరిచారు అన్న చందంబున మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సిండికేట్‌గా నిర్వహిస్తున్న మూడు వైన్‌షాపులను ఎన్నికల వేళలో సీల్ చేయడంలో ఈసి నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారు.సాయి వైన్స్,లక్ష్మి దుర్గా వైన్స్,ప్రసాద్ వైన్స్‌లు మండల కేంద్రంలో యజమానులు ఇష్టానురాజ్యంగా సిండికేట్ వ్యాపారం చేస్తున్న సమయంలో తాళం వేశారు ,గొళ్లెం మరిచారు. అన్న సామేతగా, పరోక్షంగా యజమానులకు సహకరిస్తున్నట్లుగా కొట్టొచ్చినట్లు ఆహుతులకు కనిపించింది.సాయంత్రం 6గంటల సమయంలో సీల్ చేయాల్సిన అధికారులు తాళం వేసి మాత్రమే వెళ్లారు. అయితే ఎన్నికల కోలాహలం అయిన తరువాత అనగా ఈ నెల 14వ తారీఖు నాడు తిరిగి ఓపెన్ చేయాలి.అయితే అధికారికంగా లక్క ముద్ర ఓ ఉన్నతాధికారి సంతకాలను ఓ కాటన్ గుడ్డపై ముద్రించి నలుగురు సమక్షంలో సీల్ చేయాలి.కాగా ఈ ముగ్గురు వైన్ షాప్ యజమానులకు సహకరించేవిదంగా ఎలాంటి నిబంధనలు పాటించకుండా తాళం మాత్రమే వేసి వెళ్లారు. అప్పటికి 4 గంటల సమయంలో సీల్ చేయడమేమిటి,బందు చేయడం ఎమిటంటూ కనీసం 30మంది మందుబాబులు సంఘటనా స్థలంలోకి వచ్చి గొడవ చేశారు.అయితే 6 గంటలకు చేయవలసిన సీలు రెండు గంటల ముందుగానే చేయడంతో మందుబాబులు అసహనానికి గురయ్యారు.ఈ తతంగమంతా అధికారులకు,వైన్స్ యజమానులకు మద్య నాటకేయంగా వైన్స్ షాప్‌లో ఉన్న మద్యాన్ని బ్లాక్ మార్కెట్‌లో తరలించడానికి వేసిన పథకంఅని పసిగట్టిన ఓ ప్రముఖ ప్రతికా విలేకరి ఎక్సైజ్ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే తమ పథకం బట్టబయలు అవుతుదేమోనని తిరిగి వచ్చి పద్ధతి ప్రకారం తాళాలకు సీలు,సంతకాలు వేసి వెళ్లారు.ఏది ఏమైనా ఈ చుట్టుపక్కల ప్రాంతాలలో మూడు వైన్ షాపులు సిండికేట్‌లుగా నిర్వహించడం అనేది కనిపించడంలేదు సరికదా మర్రిగూడ మండల కేంద్రంలో ఈ మూడు వైన్ షాపులు ఒకే చోట సిండికేట్‌గా వ్యవహరిస్తుండటంపై ఎక్సైజ్ అధికారుల, వైన్స్ నిర్వాహకుల మద్య జరుగుతున్న అంతర్గత ఒప్పందాలేమిటో చిక్కుముడిగా ఉండటం కొసమెరుపు.

# ఓటర్లతో మర్యాదగా ప్రవర్తించాలి

## సెల్ ఫోన్స్ పోలింగ్ బూత్‌లోకి అనుమతించవద్దు

## పోలింగ్ బూత్‌కు 100, 200 మీటర్లలోపు ఆంక్షలు అమలు చేయాలి

## జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** పోలీసులు ఓటర్లతో మర్యాదగా ప్రవర్తించాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. శనివారం పట్టణంలో తమిళనాడు హోమ్ గార్డ్స్‌కు, అరుణాచల్ ప్రదేశ్ సాయుధ సిబ్బందికి, సీఐఎస్ఎఫ్ సిబ్బందికి ఎన్నికల రోజు విధులపై దిశా నిర్దేశం చేసి మాట్లాడారు. పోలింగ్ బూత్‌లోకి సెల్‌ఫోన్స్ అనుమతించవద్దన్నారు. ఎన్నికల సామాగ్రికి, ఎన్నికల సిబ్బందికి, ఓటర్లకు భద్రత కల్పించడం పోలీసు విధి అన్నారు. పోలింగ్ కేంద్రానికి 100, 200 మీటర్లలోపు ఆంక్షలు అమలు చేయాలన్నారు. బూత్‌ల వద్ద బారికెడ్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలింగ్ బూత్ అధికారి అనుమతి లేకుండా బూత్‌లోకి వెళ్ళవద్దన్నారు. పోలింగ్ సెంటర్ వద్ద ఏదైనా సమస్య వస్తే రూట్ అధికారులకు, స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. అందరి అధికారుల ఫోన్ నంబర్స్ జాబితా అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, స్థానిక సీఐలు రాము, ఎస్ఐలు, సెంట్రల్ ఫోర్స్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కేంద్ర బలగాలతో రక్షణ

## ఎస్పీ, రాహుల్ హెగ్డే



**హుజూర్‌నగర్‌టౌన్ మే 11 ప్రభాతవార్త :** ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా కేంద్ర సాయుధ బలగాలతో ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. హుజూర్‌నగర్ టౌన్‌హాల్‌లో జరిగిన కేంద్ర బలగాలతో ఎన్నికల రక్షణ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద రక్షణ బాధ్యతలు నిర్వహించే పోలీస్, కేంద్ర బలగాలు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎన్నికల సామాగ్రికి పూర్తి స్థాయిలో రక్షణ కల్పించాలని కోరారు. పోలింగ్ జరుగుతున్న సమయంలో పోలింగ్ బూత్ అధికారి అనుమతి లేకుండా బూత్‌లోకి వెళ్లరాదని సూచించారు. ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధిలో ఓటర్ తప్ప ఇతర వ్యక్తులు, పార్టీల నాయకులు ఉండకుండా చూడాలన్నారు. ఓటు వేసే వ్యక్తులు గుర్తులు ధరించడం, జెండాలు పట్టుకొని రావడం చేయకుండా చూడాలని సూచించారు. వివిధ విభాగాల పోలీస్ రక్షణ దళాలు నిత్యం అప్రమత్తంగా ఉండి ఎన్నికలలో ఎలాంటి హింసాత్మక చర్యలు జరగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు, స్పెషల్ బ్రాంచ్ సిఐ వీరరాఘవులు, సిఐ రజితారెడ్డి, కేంద్ర బలగాల సిబ్బంది, ఇతర పోలీస్ అధికారులు



# వేసవి తాపంతో ఉన్న దాహార్తులకు ఎనర్జీ డ్రింక్ పంపిణీ



*నార్కట్‌పల్లి, మే 11 ప్రభాతవార్త*

మండుతున్న వేసవి తాపానికి రోడ్లపై దాహంతో ఉన్న వారికి శక్తి నిచ్చే గ్లూకోజ్ వాటర్‌ను పంపిణీ చేసి వారి దాహానికి కొంత వరకు ఉపశమనం కలిగించే ప్రయత్నం చేశారు పట్టణ కేంద్రానికి చెందిన బండారు రాంబాబు రాజ్యలక్ష్మి దంపతులు వారి కుమార్తె దేవహర్షిణి .మండల కేంద్రంలోని ఆదరణ అనాధ వృద్ధాశ్రమములో ఉన్న వృద్ధులకు అరటి పండ్లు , గ్లూకోజ్ వాటర్ పంపిణీ చేశారు. అదే విధంగా బస్టాండ్‌లో ప్రయాణీకులకు, ఎండలకు బస్సులు నడుపుతున్న బస్సు డ్రైవర్లకు వారి దగ్గరకు వెళ్ళి మరీ ఈ ఎనర్జీ డ్రింక్స్‌ను పంపిణీ చేశారు.250 మంది ప్రయాణీకులు, సిబ్బందికి దాతల కుటుంబ సభ్యులు పంపిణీ చేశారు.వేసవి తాపంతో ఉన్న తమకు ఇటువంటి డ్రింక్స్‌ను అందించడం పట్ల ప్రయాణీకులు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.

# ఎన్నికలు సజావుగా జరగడానికి ప్రతిఒక్కరూ సహకరించాలి

*నార్కట్‌పల్లి, మే 11 ప్రభాతవార్త*

సోమవారం జరుగనున్న పార్లమెంటు ఎన్నికలలో భాగంగా మండలంలో నిర్వహించే ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని నార్కట్‌పల్లి ఎస్సై అంతిరెడ్డి కోరారు.ఎన్నికల నిబంధనలలో భాగంగా ఈ నెల 11 సాయంకాలం నుండి 13వ తేది సాయంకాలం వరకు నార్కట్‌పల్లి పిఎస్ పరిధిలో 144సెక్షన్ అమలులో ఉంటుందని ఆయన తెలిపారు. సామాజిక మాధ్యమాలలో ఎటువంటి రాజకీయ నాయకుల ప్రచారాలు, ప్రకటనలు పెట్టిన ఎడల అవి "సీ విజిల్ " యాప్‌లోనికి వెళితే వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని అందువలన ఎవరూ కూడా రాజకీయ నాయకులకు , పార్టీలకు అనుకూలంగా కానీ వ్యతిరేకంగా కానీ పోస్టులు పెట్టవద్దని కోరారు.అదే విధంగా నలుగురికంటే ఎక్కువగా గుంపులుగా తిరగొద్దని, కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాల్స్, హోటల్స్‌లలో ఉన్న ఇతర జిల్లాల వ్యక్తులు వెంటనే వెళ్ళిపోవాలని, వైన్ షాపులు తెరవకూడదని, ఎక్కడా కూడా బెల్టు షాపులు నిర్వహించ కూడదని, గుంపులుగా కూర్చుని మద్యం సేవిస్తున్నా రని తెలిసినా వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కాబట్టి ప్రతీ ఒక్కరూ పోలీసులకు సహకరించి ఎన్నికల నిబంధనలను పాటించి శాంతి భద్రతలకు విఘాతం కలుగ కుండా చూడాలని ఆయన కోరారు.



# మాదాస్ పాపయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొన్న బడుగుల శ్రీనివాస్ యాదవ్



*కేతేపల్లి,మే 11, ప్రభాతవార్త:*

మాదాసు పాపయ్య దశదిన కార్యక్రమంలో కేతేపల్లి మాజీ ఎంపిపి బడుగుల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. వీరితో పాటు టిఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి చిమ్మట వెంకన్న యాదవ్, నాయకులు గూడపూరి వెంకటయ్య, ఎర్రబోయిన సతీష్, చిన్న లింగయ్య, సోమగాని నాగరాజు, గుండెగాఇని రాజు, భంజారపు వెంకన్న, మాదాసు నరేష్, రామగిరి శ్రీను, గుడ్డేటి శ్రీను పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన

**మోతె,11మే,ప్రభాతవార్త:**

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని నామవరం ,రాఘవాపురం, సిరికొండ,తదితర గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను మండల స్పెషల్ ఆఫీసర్ సీతారాములు, డిపివో సురేష్ కుమార్‌లు శనివారం పరిశీలించారు.పోలింగ్ కేంద్రాలో సిబ్బందికి ,ఓటర్లకు అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయా పోలింగ్ కేంద్రాల అధికారులకు వారు సూచించారు.పోలింగ్ కేంద్రాలలో తాగునీ రు,ఫ్యాన్లు,ఎండ తగలకుండా టెంట్‌లను ఏర్పాటు చేయాలని



తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో హరిసింగ్‌నాయక్, పంచాయతీ రాజ్ ఏఈ రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త

**మోతే, పెన్‌పహాడ్, సూర్యపేట,ఆత్మకూర్,**

# పశాంతమైన ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

## ఎస్ఐ వీరశేఖర్

**త్రిపురారం,11మే,ప్రభాతవార్త:**

మండలంలోని 50 పోలింగ్ కేంద్రాలో ఈ నెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలు శాంతియుతంగా , ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని ఎస్ఐ క్రైగూరి వీరశేఖర్ అన్నారు.శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలమేరకు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు వెబ్ కాస్టింగ్ పోలింగ్ నిర్వహిస్తున్నట్లు ,ఎన్నికల దృష్ట్యా144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.రాజకీయ పార్టీలు ఎలాంటి వ్యక్తిగత , రాజకీయ విమర్శలను సామాజిక మాధ్యమాల్లో పెట్టకూడదని అన్నారు. మండల కేంద్రంతోపాటు దొంకతండా, లచ్యా తండా,నీలాయిగూడెం పోలింగ్ కేంద్రాలను క్రిటికల్ కేంద్రాలుగా గుర్తించి వాటిలో కేంద్ర అదనపు బలగాల ప్రత్యేక పోలీసులు ఎన్నికల విధులు నిర్వహిస్తారని అన్నారు.ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా శాంతి భద్రతల కారణాలతో గుర్తించిన వారిని రెవెన్యూ అధికారుల ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఓటర్లందరూ తమ ఓటును స్వేచ్ఛగా విని యో గించ ుకునే ందుకు అవ గాహన కల్పించ డంతోపాటు ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీస్ పెట్రోలింగ్ చేస్తూ గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# పోలింగ్ బూతులవద్ద దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి

**ఆత్మకూర్(ఎస్),11మే,ప్రభాతవార్త:**

పార్లమెంట్ ఎన్నికలలో దివ్యాంగులకు ప్రత్యేకమైన సౌకర్యాలు కల్పించాలని విహెచ్‌పిఎస్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి జహీర్ బాబా శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో దివ్యాంగులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని,పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేకమైన క్రింది గదులను ఏర్పాటు చేయాలని అన్నారు.అదేవింగా ర్యాంపులు, వీల్ చైర్లు,ఆటో సౌకర్యం కల్పించాలని అన్నారు.సహాయకులను ఏర్పాటు చేయడం,బ్రెయిలి లిపితో ఉన్న ఈవిఎంలను ,దృశ్య శ్రవణ యంత్రాల ఏర్పాటు,మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన తాళ్ల వెంకటేశ్వర్లు

**వేములపల్లి ప్రభాతవార్త:**

వేములపల్లి మండలం లక్ష్మీదేవి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్కలగుట్ట గ్రామానికి చెందిన పల్లా వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఆమనగల్లు గ్రామంలోని శ్రీ పార్వతిరామలింగేశ్వర స్వామిదేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు స్థానిక నాయకులతో కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతుని కుటుంబానికి రూ.5వేలు విలువ గల నిత్యావసర సరుకులను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



మృతుడు వెంకటయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట కృష్ణయ్య, ముత్యాల రవి, సైదిరెడ్డి, పల్ల సుధాకర్, ముండ్ల కళ్యాణ్ యాదవ్, చెన్నబోయిన శ్రీను, ముత్యాల సతీష్, వాకిటి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**నూతనకల్,11మే,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన లింగాల అబ్బ సాయిలు ఇటీవల మృతి చెందగా, శనివారం వారి కుటుంబాన్ని ఎంపిటిసి గాడుదుల రజిత లింగరాజు పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక చేయూతగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఇరుగు అంజయ్య, నాయకులు అనిల్, కృష్ణ, లింగన్న, శరత్, సతీష్, భిక్షం, సైదులు,వెంకన్న, మహేష్,మృతుని కుటుంబ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో నారీశక్తి సామూహిక పారాయణం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి నారిశక్తి మహిళా సంఘం సామూహిక పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు పలు అర్చ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాపాక వైష్ణవి, రాపాక భాగ్యలక్ష్మి, పెంట రజిత భాయి, బచ్చల అనిత, చామకూర అరుణ, బి.హిమ వర్షా, చిన్నం జయశ్రీ, మోక్ష, ఉప్పల స్వప్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ, ప్రజల



సంక్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నారిశక్తి మహిళలు చెప్పారు.

# ఎన్నికల నిబంధనల మేరకు వాహన తనిఖీలు

**నూతనకల్,11మే,ప్రభాతవార్త:**

పార్లమెంట్ ఎన్నికల నిబంధనల మేరకు పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో శనివారం ఎస్ఐ జూకూరు సైదులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి మద్యం ,డబ్బు అక్రమ తరలింపునకు పాల్పడేవారిని నివారించడంకోసం వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు.ఎన్నికల నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ తనిఖీలలో ప్రత్యేక పోలీస్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రక్తదానంలో ఆదర్శంగా నిలుస్తున్న తుర్కపల్లి యువకులు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



రక్తదానంలో యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలానికి చెందిన యువకులు ఆదర్శంగా నిలుస్తున్నారు. శనివారం సూ ర్యాపేట జిల్లాకు చెందిన ఐదు సంవత్సరాల బాలుడికి బం జారాహిల్స్‌లోని రెయిన్బో ఆస్పత్రిలో బైపాస్ ఆపరేషన్ ఉండడంతో ఆ బాలునికి బి పాజిటివ్ రక్తం అవసరం ఉందని తెలిసి యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన డొంకెని రాజు గౌడ్, ఎలుగల భాను ప్రసాద్, బత్తిని అనిల్ అక్కడికి వెళ్లి రక్తదానాన్ని చేశారు. ఈ విధంగా రక్త దానాలు చేయడం పట్ల మండల కేంద్రానికి చెందిన యువకులను పలువురు ఆదర్శంగా తీసుకొని రక్తదానం చేయడం హర్షనీయమని పలువురు నాయకులు అభినందనలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామానికి చెందిన జిట్ట ఆంజనేయులు టీవీఎస్ వాహనంపై తుర్కపల్లి మండల కేంద్రానికి పని నిమిత్తం వచ్చారు. అనంతరం గ్రామ సమీపంలోని హెచ్పి పెట్రోల్ పంపులో పెట్రోల్ పోయించుకొని రోడ్డు దాటుచుండగా భువనగిరి నుండి జగదేపూర్‌కు వెళ్తున్న పాత ఇనుప సామాన్ లోడుతో వెళ్తున్న లారీ ఢీ కొట్టడంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే 108 వాహనంలో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.



# ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తున్న రూ.8 లక్షల విలువగల అక్రమ మద్యం స్వాధీనం



మేళ్లచెరువు మే 11 ప్రభాతవార్త

మండలంలోని ఆంధ్రప్రదేశ్ బోర్డర్ సమీపంలో గల రామాపురం గ్రామ సమీపంలో బొలేరో వాహనం ద్వారా కోదాడలో సుమారు రూ.8 లక్షల విలువ గల 119 కాటన్ల అక్రమ మద్యాన్ని ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తుండగా స్థానిక పోలీసుల కంట్లో పడటంతో అక్రమ మద్యాన్ని, వాహనంను స్వాధీనపరుచుకొని మేళ్లచెరువు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనికి బాధ్యులైన బోలేరో వాహనంలో గల ఏలూరు జిల్లా భీమడోలు గ్రామంకు చెందిన గాదె జానీ, ఎన్‌టిఆర్ జిల్లా చెరుకుపాలెంకు చెంది న జూలం గోపిరెడ్డిలు, మద్యంను తరలిస్తున్న ఈ ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పరమేష్ వివరించారు.

# ఎన్నికల సందర్భంగా ప్రత్యేక బందోబస్త్

## సిఐ జి.చరమందరాజు



హుజూర్‌నగర్‌టౌన్ మే 11 ప్రభాతవార్త

13న జరిగే పార్లమెంట్ ఎన్నికల కోసం హుజూర్‌నగర్ నియోజకవర్గవ్యాప్తంగా 700 మంది పోలీస్ సిబ్బందితో ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేసినట్లు హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో పలు లాడ్జీలను, కమ్యూనిటీ హాళ్లను, ఫంక్షన్ హాళ్లను ఆయన సిబ్బందితో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన పలు రాజకీయ పార్టీల స్థానికేతరులు ఎన్నికల నియమావళి మేరకు హుజూర్‌నగర్ విడిచి వెళ్లాలని సూ చించారు. లేని ఎడల వారిపై చట్టరీత్యా చర్యలుంటాయన్నారు. ఎని కలలో నియోజకవర్గంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద సివిల్ పోలీసులతో పాటు కే ంద్ర బలగాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. గతఎన్నికలలో ఎన్నికల సందర్భంగా ఘర్షణ పడిన వ్యక్తులను, రౌడీ షీటర్లను ముందస్తు బైండోవర్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికలు ముగిసేంత వరకు నియోజక వర్గం లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఎని కలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఓటర్లు పోలీస్, ఎని కల సిబ్బందికిసహకరించాలని ఆయన కోరారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి మే 11 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలుచెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవోపేతంగా జగదాచార్యులైన భగవద్రామానుజుల వారి తిరునక్షత్రం తోళక్కం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో రెండవ రోజు అత్యంత వైభవంగా జగదాచార్యులైన భగవద్రామానుజుల వారి తిరునక్షత్రం తోళక్కంతో శనివారం నిర్వహించారు. ఈ ఉత్సవం ఆదివారం వరకు కొనసాగుతుందని అర్చకస్వాములు తెలియజేశారు. అధిక సంఖ్యలో భక్తులు ఉత్సవాన్ని కన్నులారా తిలకించి పునీతులయ్యారు. ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు ఉత్సవం జరగగా.. ఆధ్వర్యంలో జరుగగా, దేవస్థాన అధ్యాపక, 6 ప్రబంధ పారాయణదారులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల ఆహ్వానం

తుర్కపల్లి ప్రభాతవార్త:



పదవ తరగతి పూర్తి చేసుకొన్న విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ పొందుటకు మే 10వ తేదీ నుండి మే 25వ తేదీ వరకు ఆన్లైన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో అప్లై చచేసుకోవాలని తుర్కపల్లి మండల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.మధు ప్రకాష్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఎంపీసీలో 40 సీట్లు, బైపిసిలో 40 సీట్లు, సీఈసీలో 40 సీట్లు, ఎంఈసీలో 40 సీట్లు చొప్పున మొత్తం 160 సీట్లు అందుబాటులో ఉన్నాయని, పదవ తరగతిలో పొందిన జీపీఏ మార్కుల ఆధారంగా కోరుకున్న కోర్సులో ప్రవేశం లభిస్తుంది. ఆసక్తి గల పదవ తరతగతి పాసైన విద్యార్థులు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవాలని తెలిపారు. వివరాలకు పీడీ రమేష్ రెడ్డి 99630 85686, కంప్యూటర్ ఆపరేటర్ బీ.మహిపాల్ 9553085978 నంబర్లలను సంప్రదించాలని తెలిపారు.

# మామిడి పెంటయ్య కుటుంబానికి రేగు సిద్ధులు సాయం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రం కొత్త కాలనీకి చెందిన మామిడి పెంటయ్య ఇటీవల మరణించగా శుక్రవారం కుటుంబానికి రేగు సిద్ధులు 50 కేజీల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎర్రగోకుల జశ్వంత్, సంగెం మధు, నేమిల ఉపేందర్ గౌడ్, బిల్ల కుదురు రాజు, కృష్ణ, సిరిపంగ మహేష్, గుర్రం శ్రవణ్, ఆగుళ్ల మహేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సాయం చేసిన స్వాతి చికెన్ సెంటర్ కేదారి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట కొత్త కాలనీలో మరణించిన మామిడి పెంటయ్య కుటుంబానికి శుక్రవారం స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మహేందర్ గౌడ్, కనకయ్య, రమేష్ గౌడ్, నవీన్, కిష్టయ్య, శ్రీను, చింటూ, కర్ణాకర్, శ్రీను, పోచయ్య, పురుషోత్తం, ప్రభాకర్, ప్రశాంత్, శివ, భాను, గణేష్, రాజేష్, బాబులు, ఈశ్వర్, ప్రశాంత్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# నేరేడుచర్ల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

నేరేడుచర్లటౌన్ మే 11 ప్రభాతవార్త



నేరేడుచర్ల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లయన్స క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సమావేశంలో 2024-2025 లయనిస్టిక్ సంవత్సరంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారితోపాటు ఉపాధ్యక్షులు, గ్యాట్ సభ్యులను ఏకగ్రీవంగాఎను కున్నారు. నూతన అధ్యక్షులుగా జిలకర రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారిగా షేక్ యూసుఫ్, ఉపాధ్యక్షులుగా గుండా సత్యనారాయణ, కర్రి సూర్యనారాయణరెడ్డి, రాచకొండ శ్రీనివాసరావు, గ్లోబల్ యాక్షన్ టీం సభ్యులుగా చిత్రం విశ్వనాధం, యారవ సురేష్, నీల శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, సుంకర క్రాంతికుమార్, కందిబండ శ్రీనివాస్, లింగబోయిన రామకృష్ణ, వల్లూరు శ్రీనివాసరావు, ఎం.సైదులు, ఎం.వెంకటరెడ్డి, కోటేశ్వరరావు, చిలకరాజు శ్రీను, భువనగిరి అంజయ్య, గోళ్ల సుధాకర్, గంట రంగారెడ్డి, ఉప్పుల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంగయ్య వర్ధంతి

నేరేడుచర్లటౌన్ మే 11 ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కా మ్రేడ్ రాచకొండ రంగయ్య 13వ వర్ధంతిని సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, టిడిపి పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక ప్రధాన కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వాడపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, నాయకులు కొదమగుండ్ల నగేష్, ధూళిపాల ధనుంజయనాయుడు, మొగిలిచర్ల రుద్రమ్మ, రాచకొండ అజయ్, అనిల్‌కుమార్, ఆకారపు వెంకటేశ్వర్లు, ఇంజమూరి వెంకటయ్య, రావుల సత్యం, ఎడ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవలు

మేళ్లచెరువు మే 11 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా పల్లకీ సేవలు, పంచామృత అభిషేకములు, పారాయణములు, సహస్రనామ అర్చనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, విశేషఅర్చనలు, పూజలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నరిగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చ క్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూ రి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ కార్యాక్రమాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్



**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులు సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి సమక్షంలో పోలింగ్ సిబ్బంది ప్రక్రియను పూర్తి చేయడం జరిగింది. పోలింగ్ సిబ్బందిని ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయిస్తూ నిర్వహించిన రాండమైజేషన్ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, నల్లగొండ ఆర్వోఓ, ఏఆర్ఓ రవికుమార్, హుజూర్ నగర్, కోదాడ, సూర్యాపేట అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు శ్రీనివాస్, సూర్యనారాయణ, వేణుమాధవ్, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి రావు తదితరులు హాజరయ్యారు.

# పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం

- 1201 పోలింగ్ కేంద్రాలో వెబ్ క్యాస్టింగ్
- క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై గట్టి నిఘా పెంచాం
- జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావు



**ప్రభాతవార్త, సూర్యాపేట :** జిల్లాలో ఈ నెల 13న పోలింగ్ నిర్వహించడానికి అన్ని రకాల ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణ నేపథ్యంలో జిల్లా అంతట పకడ్బందీ చర్యలు చేపట్టామని ఈ నెల 13న ఉదయం 7.00 గంటల నుంచి సాయంత్రం 6.00 వరకు పార్లమెంట్ పోలింగ్ జరుగుతుందని, సాయంత్రం 6 గంటలలోపు పోలింగ్ కేంద్రం పరిధిలోనికి వచ్చిన వాళ్లకి టోకెన్లు ఇచ్చి ఓటు వేయడానికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఇప్పటికే జిల్లా కేంద్ర నుండి అన్ని అసెంబ్లీ నియోజకవర్గలకు ఈవీఎంలను పంపించామని, రేపు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ల నుండి ఆయా పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సిబ్బందితోపాటు ఈవీఎంలు చేరుకుంటాయని తెలిపారు. జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసామని, క్రిటికకల్ పోలింగ్ కేంద్రాల 229 ఉన్నాయని అలాగే 112 రూట్లలో 123 సెక్టార్ అధికారులను నియమించమని తెలిపారు. అభ్యర్థులు శనివారం సాయంత్రం 6.00 గంల నుండి తమ ప్రచారాలు ముగించాయని తెలిపారు. ప్రచారాలు ముగిసిన సమయం నుండి పోలింగ్ పూర్తయ్యేంతవరకు జిల్లాలో మద్యంపై నియంత్రణ ఉంటుందని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి అన్ని రకాలుగా అవగాహన కార్యక్రమాలు చేపట్టామని, యువ ఓటర్లు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎండలను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ స్టేషన్ల వద్ద నీడ, తాగునీటి సదుపాయాలు కల్పించామని తెలిపారు. దివ్యాంగ ఓటర్లకు ప్రత్యేకమైన సదుపాయాలు కల్పించామని, వారిని తీసుకురావడానికి తీసుకు వెళ్ళడానికి సహాయకులను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉందన్నారు. జిల్లాలో పోలింగ్ తదుపరి నల్లగొండ జిల్లాలో ఏర్పాటు చేసిన ఈవీఎం గోదాంలకు కౌంటింగ్ నిమిత్తం పోలీస్ బందోబస్తు నడుమ తరలించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# ఎన్నికల నిర్వహణకు ఏర్పాటు పూర్తి

-ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

-ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే



భువనగిరి ప్రభాతవార్త: పోలింగకు అన్ని ఏర్పాట్లు చేశామని, 13వ తేదీన ప్రజలందరూ తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్‌లతో కలిసి ప్రెస్ మీట్‌లో మీడియాతో మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఈనెల 13వ తేదీన పోలింగ్ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు వేయడం జరిగిందని, కేంద్ర ఎన్నికల కమీషన్ పోలింగ్ సమయం ఒక గంట పొడిగించిందని, సాయంత్రం 6 గంటల వరకు ఓటు వేయవచ్చని తెలుపుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు వేయాలని, ఓటింగ్ శాతం పెరగడానికి సహకరించాలని కోరారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో మొత్తం 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి 2141 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు కలిపి మొత్తం 18,08,585 ఓటర్లు ఉన్నారని, వీరిలో 8,98,416 మంది పురుషులు, 9,10,090 మంది స్త్రీలు, 46,665 మంది దివ్యాంగులు, 10,945 మంది 85 సంవత్సరాలు వయస్సు పైబడిన వారు, 79 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎస్ఎస్‌టి, విఎస్‌టి, వివిటీ, ఎఫ్ఎస్‌టి 58 టీముల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘన కాకుండా పర్యవేక్షిస్తున్నాయని, మొత్తం 245 సెక్టార్ ఆఫీసర్స్ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని, ఒక సెక్టార్ అధికారి 10 నుండి 12 పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తారని తెలిపారు. హోమ్ ఓటింగ్ వినియోగించుకోకుండా పోలింగ్ కేంద్రాలకు వచ్చే సీనియర్ సిటిజెన్స్, దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాలలో వసతులు కల్పించడం జరిగిందని, వారికి ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటుతో ఓటింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. 1325 లోకేషన్స్‌లో వీల్ చైర్స్ ఏర్పాటు చేశామని, చూపు లేని దివ్యాంగ ఓటర్లకు బ్రెయిలీ బ్యాలెట్ కూడా అందుబాటులో వుంచామని తెలిపారు. సెక్టార్ ఆఫీసర్స్‌తో పాటు పోలీసు అధికారులు ఉంటారు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లడం జరుగుతుంది, అలాగే సెక్టార్ ఆఫీసర్ల వద్ద కొన్ని రిజర్వు ఈవీఎం యంత్రాలను కూడా అందుబాటులో ఉంటాయి, ఎక్కడైనా సమస్య వస్తే రిజర్వు ఈవీఎం యంత్రాలను వాడడం జరుగుతుందని తెలిపారు. ఇబ్రహీంపట్నం అసెంబ్లీ సెగ్మెంటుకు సంబంధించి ఇబ్రహీంపట్నం మండలం ఖానాపూర్ గ్రామంలోని గురునానక్ ఇనిస్టిట్యూషన్ టెక్నికల్ క్యాంపస్‌లో, మునుగోడు అసెంబ్లీ సెగ్మెంటుకు సంబంధించి చండూరులోని డాన్ బోస్కో జూనియర్ కాలేజీలో, భువనగిరి అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి అరోరా హయ్యర్ ఎడ్యుకేషన్ కాలేజీలో, నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో, తుంగతుర్తి అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ గోదాములో, ఆలేరు అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి జనగాంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలులో ఈవీఎం స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి భువనగిరి పట్టణంలోని ఆరోరా హయ్యర్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ అకాడమిలో కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈవీఎం యంత్రాలకు సంబంధించి కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు 125 శాతం, వివిప్యాట్లు 140 శాతం, కమీషనింగ్ చేసి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. పోలింగ్ విధుల పట్ల ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, 7-ఏ ద్వారా పోలింగ్ కేంద్రం బయట అభ్యర్థుల లిస్ట్, 12 రకాల గుర్తింపు కార్డుల వివరాలు, పోలింగ్ కేంద్రంలో చేయదగినవి, చేయకూడని వివరాలను ప్రదర్శిస్తారని తెలిపారు. ఓటర్లకు ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్ చాలా ముఖ్యమైన అంశమని, స్లిప్‌లో వారి పోలింగ్ కేంద్రం పేరు, సంఖ్య, వారి ఓటరు వరుస సంఖ్య, ఓటరు గైడ్ ఉంటాయని, అవి ఓటరుకు సహాయకారిగా ఉంటాయని తెలియచేస్తూ ఇప్పటి వరకు 99.30 శాతం స్లిప్పులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేయడం జరిగిందని, మిగతావి ఏఎస్‌డి సంబంధించినవని, వాటి వివరాలను ప్రీసైడింగ్ ఆఫీసర్లకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌లో భాగంగా హోమ్ ఓటింగ్ సంబంధించి 1364 మందికి గాను 1266 మంది ఓటు వేయడం జరిగిందని, పోలింగ్ విధులలో ఉన్న సిబ్బందికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ 11,193 మంది వినియోగించుకొని ఓటు చేశరాని తెలిపారు. ఇప్పటి వరకు 14,68,69,825 విలువ గల బహుమతులు, నగదు, లిక్కర్, డ్రగ్స్ తదితర వాటిని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. సీ విజిల్, 1950 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తున్నామని, పోలింగ్ పూర్తి అయ్యేంత వరకు వచ్చే ఫిర్యాదులను పరిశీలిస్తామని, పోలింగ్‌కు 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్‌గా పరిగణించి ప్రచార కార్యక్రమాలపై, లౌడ్ స్పీకర్లపై నిషేధం ఉంటుందని, 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. అభ్యర్థికి ఒక వాహనం అనుమతితో పాటు నలుగురు వ్యక్తులకు అనుమతి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రం వంద మీటర్ల పరిధిలో ఎలాంటి ప్రచార కార్యక్రమాలు అయినా నిషేధమని, అలాగే ఓపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్ నిషేధించినట్లు తెలిపారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు డ్రైడేగా ప్రకటించడం జరిగిందని, 11వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి 13వ తేదీ పోలింగ్ పూర్తయ్యేంత వరకు వైన్స్ షాప్స్, బార్లు, కల్లు డిపోలు, కల్లు దుకాణాలు బంద్ చేయడం జరుగుతుందని తెలిపారు. 12వ తేదీన పోలింగ్ పార్టీలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి అన్ని రకాల మెటీరియల్ తీసుకొని పోలింగన కేంద్రాలకు వెళ్లే విధంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజున సాయంత్రం 6 గంటలలోపు పోలింగ్ కేంద్రం వంద మీటర్ల మార్కింగ్ లోపలికి వచ్చిన వారికి చివరి నుండి స్లిప్పులు ఇచ్చి పోలింగ్ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటింగ్ శాతం పెరగడానికి స్వీప్ ప్రచార కార్యక్రమాలు చేపట్టామని, యువ ఓటర్లు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, వేసవి ఎండల దృష్ట్యా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద నీడ, త్రాగునీటి సదుపాయం, టాయ్లెట్స్, మెడికల్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్సు తదితర వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. ఓటు వేయడం అందరి బాధ్యత అని, పాదర్శకమైన ఏర్పాట్లతో ప్రశాంత వాతావరణంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు వేయాలని, ఓటింగ్ శాతం పెరగడంతో సహకరించాలని మీడియా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాని అన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు

- ప్రజలు ఓటు హక్కు ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేలా ఎపోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా

- జిల్లా ఎస్పి చందనా దీప్తి



**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** ఈ నెల 13 పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతమైన వాతావరణంలో జరుగుటకు ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవడమైనది అని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో శాంతి యుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 9 మంది డీస్పీలు, 37 మంది సీఐలు, 84 మంది యస్.ఐలతో కలిపి మొత్తం 3000 మంది సిబ్బంది, 7 కంపెనీల కేంద్ర బలగాలు ఏర్పాటు చేయడం జరిగింది. వీటితో పాటు 5 ప్లాటున్ల టిఎస్ఎస్‌పి సిబ్బంది, పెట్రోలింగ్ పార్టీలు, క్విక్ రియాక్షన్ టీమ్స్ (క్యూఆర్‌టి), స్ట్రయికింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్‌ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 313 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఇక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఇక్కడ కేంద్ర పార మిలటరీ బలగాల ద్వారా పటిష్ట భద్రత, ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు తమ ఓటు హక్కును పారదర్శకంగా వినియోగించుకునేలా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. శాంతి భద్రతలకి విఘాతం కలిగించే వారి పట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఈ సాయంత్రం 5 గంటల నుంచి 144 సెక్షన్ అమలులో ఉన్నందున గుంపులు గుంపులుగా 5గురు కంటే ఎక్కువ తిరగరాదని అన్నారు. ఓటర్లను ప్రలోబ పెట్టే డబ్బు, మద్యం ఇతర సంబంధిత వస్తువులు ఎవరైనా పంచితే వెంటనే సి.విజిల్ యాప్‌లో ఆప్‌లోడ్ చేయుట కాని డయల్ 100కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

-- డిఎస్‌పి నాగేంద్ర చారి

బోయినిపల్లి, ప్రభాత వార్త:



ఎన్నికల కోసం ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి అఖిల్ మహాజన్ తెలిపారు. మండలంలోని కొదరుపాక, నీలోజిపల్లి, విలాసాగర్, బోయినిపల్లి గ్రామంలో డిఎస్‌పి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలచే కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగవలసిన అవసరం ఉందని, ప్రతి పౌరుడు తన యొక్క ఓటును స్వేచ్ఛగా వినియోగించేలా చూడాలని, ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడినా, అమాయక ప్రజలను బెదిరించినా చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తన ఓటును వినియోగించుకోవాలని తెలిపారు. సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలను పోస్ట్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రాత్రివేళల్లో కూడా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి నాగేంద్ర చారి, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ పృథ్వీందర్ గౌడ్, బోయినిపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో నర్మద పుష్కర జలాలతో అభిషేకం

- భక్తులకు నర్మద జలాల పంపిణీ



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో మధ్యప్రదేశ్‌లోని ఏక లింగేశ్వర ఆలయం సమీపంలోని నర్మదా పుష్కర నది జలాలను తీసుకుని వచ్చి జ్ఞాన సరస్వతి మాతకు వేద పండితులు అభిషేకాలను నిర్వహించారు. భక్తులు అమ్మవారి అభిషేకంలో పాలు పంచుకని అమ్మరి కృపకు పాత్రులు అయినారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహ చలం జగన్‌మోహన్‌స్వామి ,శ్రీ బాష్యం నవీన్‌కుమార్‌లు జ్యోతి ర్లింగాలను దర్శనం చేసుకుని పవిత్రమైన నర్మదా పుష్కరనది జలాలను తీసుకుని వచ్చి అమ్మవారికి అభిషేకాలను నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారి అభిషేకాలలో పాలు పంచుకుని అమ్మవారి కృపకు పాత్రులైనారు. అనంతరం అతి ప్రాచీనమైన ప్రశస్థి కలిగిన శివకేశవ ఆలయంలో కూడా నర్మదా నది పుష్కర నది జలాలతో శివలింగానికి అభిషేకం నిర్వహించారు. ఆలయప్రధాన అర్చకులు జనగామ రాఘవాచార్యులు, శ్రీబాష్యం నవీన్ కుమార్‌లు అభిషేకాలను నిర్వహించారు. అనంతరం జ్ఞాన సరస్వతి ఆలయంలో అభిషేకం నిర్వహించిన పవిత్రమైన పుష్కర నది జలాలకు భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు అందజేసి ఆశీర్వచనాలను అందజేశారు.

## ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి

స్వేచ్ఛగా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్



**చిగురుమామిడి, ప్రభాతవార్త** ఈ నెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజున చిగురుమామిడి మండల పరిధిలోని పదిహేడు గ్రామాలకు చెందిన ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సై బండి రాజేష్ శనివారం రోజున విలేకరుల ప్రత్యేక సమావేశంలో కోరారు. వీరు మాట్లాడుతూ ప్రశాంత ఎన్నికల దృష్ట్యా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు సహకరించి, ఎన్నికల నిబంధనలు పాటించాలని అన్నారు. ఎన్నికల నియమావళి దృష్ట్యా 144 సెక్షన్ అమలులో ఉన్నందున పోలింగ్ స్టేషన్ వద్ద జనం గుమ్మికూడి ఉండరాదని, ఎన్నికల ప్రచారం ముగిసిన నేపథ్యంలో గ్రామాల్లో గుంపులు గుంపులుగా తిరగరాదని, నిబంధనలు ఎవరు అతిక్రమించినా చటక్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అన్నారు. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో మద్యం, డబ్బులు పంపిణీ చేపడితే, పట్టుబడిన వారిపై చర్యలు తప్పవన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఓటు వేసేందుకు వెళ్ళే క్రమంలో సెల్‌ఫోన్‌లు వెంట తీసుకుపోకూడదని, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు, విద్వేషపూరిత సందేశాలు పోస్టు చేయరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించి విజయవంతం చేయుటకు కృషి చేయూలని ఎస్సై కోరారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై బండి రాజేష్ చిగురుమామిడి మండల ప్రజలను కోరుతున్నారు.

## ఓటరు అవగాహన సదస్సు కార్యక్రమం

చొప్పదండి ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి, వాకర్స్ క్లబ్ వారి సమక్షంలో ఓటరు అవగాహన సదస్సు కర పత్రాలను వాకర్స్‌గ్రౌండ్‌లో పంపిణి చేశారు. చొప్పదండి లయన్స్ క్లబ్ ఉపాధ్యాక్షులు సామాజిక కార్యకర్త లయన్ గొల్లపల్లి నరేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవాలని డబ్బులకు ఆశపడకుండా నిజాయితి గల అభ్యర్థులను ఎన్ను కోవాలని అన్నారు. ప్రస్తుత కాలంలో ఓటు వేస్తున్న 65% ప్రజలు ప్రజా ప్రతినిదులను ఎన్నుకుని దేశ భవిష్యత్తును నిర్ణయిస్తున్నారని అన్నారు. ఓటు వెయ్యని 35% ఓటర్లు తమ హక్కుని వినియోగించకుండా ప్రజాస్వామ్య పద్దతిని నిర్లక్ష్యం చేస్తున్నారు. దానివల్ల సరియైన నాయకుడిని ఎన్నుకోలేని పరిస్థితి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ప్రాంత పరిదిలో ఉన్న ఓటర్లలో 100% ఓటు వేపించి ప్రజాస్వామ్యం వ్యవస్థని పటిష్టం చేయాలని లయన్స్‌క్లబ్, వాకర్స్ క్లబ్ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆప్ చొప్పదండి కార్యదర్శి దూస రాము, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ కొల్లూరి జితేందర్, తొడుపునూరి లక్ష్మయ్య, సభ్యులు, వల్లాల జగన్, వాకర్స్ క్లబ్ అద్యక్షులు చీకట్ల కుమార్, వకర్స్ సభ్యులు సామల రాజన్న, మొలుమురి రమేష్, రాజేశం, సూర ఆనందం, కాసం శ్రీనివాస్, కెల్లెటి మల్లేశం, ఎలిగేటి సురేష్ నాగరాజు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షపదవికి ఏడుకొండలు గుడ్‌బై

కట్టంగూర్, మే 11,ప్రభాతవార్త

భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు శనివారం ఆ పదవికి రాజీనామా చేశారు. ఈమేరకు శనివారం ఆయన కట్టంగూర్‌లో ఒక ప్రకటన విడుదల చేస్తూ తాను 2001 నుంచి తెలంగాణ ఉద్యమకారునిగా పనిచేస్తూ ఎన్నో ఇబ్బందులను, ఒడిదుడుకులను ఎదుర్కొన్నానని, దాదాపు ఏడు పర్యాయాలు మండలపార్టీ అధ్యక్షునిగా పనిచేశానని, తెలంగాణ ఉద్యమకారునిగా నీతి,నిజాయితీగా పనిచేశానని గుర్తుచేశారు. మాజీ ఎమ్మెల్యే వలసవాదులను ప్రోత్స హించడం, ఉద్యమకారులను గుర్తించకపోవడం వల్లనే పార్టీ బలహీనపడిందన్నారు. తాను సామాన్య కార్యకర్తగానే బిఆర్ఎస్ పార్టీలో ఉంటానని ఈ సందర్భంగా ఏడుకొండలు స్పష్టం చేశారు. ఈసందర్భంగా ఇంతకాలం తనకు సహకరించిన బిఆర్ఎస్ నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.



## మున్సిపల్ చైర్మన్ పరామర్శ

చిట్యాల, మే11, ప్రభాతవార్త:



మున్సిపాలిటీలోని నాలుగోవార్డుకు చెందిన ఇద్దమ్మ వడదెబ్బ కారణంతో అనారోగ్యానికి గురై శనివారం మృతి చెందినది. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, జంపాల యాదయ్య తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## కేంద్ర పథకాలు వివరించి... ఓటేయాలని అభ్యర్థించి

చిట్యాల రూరల్, మే11, ప్రభాతవార్త:



బిజెపి భువనగిరి ఎంపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌కు మద్దతుగా శనివారం చిట్యాల మండలంలోని ఎలికట్టె గ్రామంలో ఆ పార్టీ మండల నాయకుడు ఉయ్యాల ప్రశాంత్ గౌడ్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే గ్రామ శివారులో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్ళి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ బూర నర్సయ్యగౌడ్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో గడిగల కోటేష్, ఉయ్యాల ప్రసాద్, ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ఒరుగంటి వెంకన్న, ఉయ్యాల సుమంత్, ఉయ్యాల శివ తదితరులు పాల్గొన్నారు

## అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా

సంస్థాన్‌నారాయణపురం, మే 11 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురంలోని సింగిల్‌విండోలో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి అవినీతికి పాల్పడి సింగిల్‌విండోలో రూ.7 కోట్ల నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ శనివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రైతుల వడ్ల విషయంలో, బ్యాంకుకు సంబంధించిన నిధుల విషయంలో రూ.7 కోట్ల వరకు సా ౘరం జరిగిందని ఆరోపించారు. రైతుల పెట్రోల్ బంకు పెట్టి రైతుల నిధులను తీసుకుని బ్యాంకు నిధులను దుర్వినియోగం చేశారన్నారు. అవినీతికి పాల్పడిన చైర్మన్‌పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోలని అఖిలపక్ష నాయకులు జక్కిడి ధన్వంతరెడ్డి, లారీ బిక్షం, తెలంగాణ భిక్షం, జక్కిడి యాదిరెడ్డి, వడ్డెపల్లి రాములు, సూరపల్లి శివాజీ, బండమీది కిరణ్, నీళ్ల లింగస్వామి, చంద్రశేఖర్, రాచకొండ గిరి, చిలువేరు శంకర్ తదితరులు డిమాండ్ చేశారు.